


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV

గురువారం, 25 ఏప్రిల్ 2024




# కరెంటు ఛార్జీలు తగ్గాలంటే వైసీపీ ఫ్యాను ఆపాలి



* జగన్ పాలనలో.. రాష్ట్రం గంజాయి, దేశద్రోహం కేసులు, ఉపాధి హామీ నిధుల దోపిడీలో నంబరు 1 అయింది
* అన్ని వర్గాలను దోపిడీ చేస్తూ వైసీపీ పాలన
* పెత్తందారులంటే ప్రజల డబ్బును దోచుకునే జగన్ మాత్రమే
* పది మంది పచ్చగా ఉంటే ఓర్వలేడు
* శ్రీ తారకరామ తీర్థ సాగర్ ను వేగంగా పూర్తి చేస్తాం
* నెలిమర్ల నియోజకవర్గ అభివృద్ధికి అండగా ఉంటాం
* నెల్లిమర్ల వారాహి విజయభేరి సభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: 'జగన్ హయాంలో ఎన్టీఆర్ యూనివర్సిటీ నిధులు రూ.450 కోట్లు దోచేశాడు. ప్రభుత్వ ఉద్యోగుల జీపీఎఫ్ ను వారికే తెలియకుండా మళ్లించి రూ.800 కోట్లు మాయం చేశాడు. పంచాయతీల కోసం కేంద్రం ఇచ్చిన రూ.8 వేల కోట్లు నిధులు పక్కదారి పట్టించాడు. ఆఖరికి చెమటోడ్చి కష్టపడే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి నుంచి రూ.450 కోట్లు అడ్డగోలుగా తీసుకున్నాడు. ఆడబిడ్డల అభయ హస్తం ప్రీమియం నిధులు రూ.2 వేల కోట్లు ఎప్పుడు తీసుకున్నాడో తెలియకుండా తీసుకున్నాడు. ధరల స్థిరీకరణ నిధి నుంచి రూ.500 కోట్లు కాజేశాడు' అని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సర్వ నాశనం చేసిన జగన్ అనే పెత్తందారుడి పాలనలో రాష్ట్రం ఎంత దిగజారిందంటే... దేశంలోనే గంజాయి రవాణాలో నంబరు 1 అయింది. తనను ఎదురించిన వారిపై దేశ ద్రోహం కేసులు పెట్టడంలో నంబరు 1గా నిలిచింది. జాతీయ ఉపాధి పథకం నిధుల దోపిడీలో నంబరు 1గా రికార్డులకెక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల అప్పుల్లో దేశంలోనే మూడు రెట్లు అప్పు ఎక్కువ అయింది.. రైతు ఆత్మహత్యల్లో మూడో స్థానం, మానవ అక్రమ రవాణాలో 3వ స్థానంలో రాష్ట్రం నిలిచిందని తెలిపారు. స్టార్టప్ ఆలోచనలు ప్రోత్సహించే వారు లేక, యువత నైపుణ్యాన్ని తెలుసుకునే వారు లేక దేశంలోనే స్టార్టప్స్ వ్యాపారాల్లో 15వ స్థానంలో, బీహార్, ఒడిశాల కంటే వెనుకబడ్డామని చెప్పారు. ఇదీ జగన్ చెబుతున్న క్లాస్ వార్. పేదోడిని మరింత పేదోడిగా మార్చడమే ఆయన పాలనలో జరిగిన గొప్ప పని అని ఎద్దేవా చేశారు. బుధవారం నెల్లిమర్ల నియోజక వర్గం సింగవరంలో జరిగిన వారాహి విజయ భేరీ యాత్ర సభలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "జగన్ మానసిక స్థితి సైకో పాత్ తో పాటు సోషియో పాత్ అని చెప్పొచ్చు. సమాజంలో ఎవడైనా నవ్వుతూ ఉన్నా, బాగా డబ్బులున్నా, ఆరోగ్యంగా ఉన్నా జగన్ చూడలేడు. ప్రజలంతా తన కనుసన్నల్లో ఉండాలి. విమర్శించే వారంతా జైల్లో ఉండాలని ఆలోచించే రకం. అందుకే ఇలాంటి వ్యక్తి పాలన పోవాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలనే ఆలోచనతోనే ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదని బలంగా భావించాను. నాలుగు దశాబ్దాల పాటు రాష్ట్రానికి అండగా ఉన్న పార్టీకి కష్ట సమయంలో అండగా నిలిచి చంద్రబాబు గారిని పరామర్శించిన తర్వాత కూటమి ప్రకటించాను. చాలా మేరకు తగ్గించుకొని, త్యాగాలకు సిద్ధపడి ముందుకు వచ్చాను. ప్రతి ఒక్కరినీ మోసం చేసిన ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపకపోతే ప్రజలు చాలా నష్టపోతారనే బలమైన సంకల్పంతోనే ఇప్పుడు ఎన్నికల బరిలో బలంగా పోరాడుతున్నాం.

* మనలో మనం కొట్టుకు చస్తే... జగన్ పండగ చేసుకుంటాడు

భారతదేశంలో శ్రీరాముడిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. నేను అన్ని మతాలను సమానంగా చూసే వ్యక్తిని, అన్ని ధర్మాలను పాటించే వ్యక్తిని. దేశంలో ఎక్కడా రామాలయం లేని ఊరు ఉండదు. అలాంటిది జగన్ పాలనలో నెల్లిమర్ల నియోజకవర్గంలోని పుణ్య క్షేత్రం రామతీర్థంలో దుండగులు శ్రీరామచంద్రుల వారి తల నరికి, దాన్ని కోనేరులో పడేసినపుడు నాకు బాధేసింది. ఆ తలను అర్చకుడు చేతులతో పట్టుకొని తెస్తూ, ఆయన పెట్టిన కన్నీరు నన్ను కదిలించింది. రామతీర్థం ఘటనలో ఇప్పటి వరకు నిందితులెవరో తెలీదు.. ప్రభుత్వం ఆ కేసులో తీసుకున్న చర్యలు లేవు. అసలెవర్నీ ఇప్పటికీ పట్టుకోలేదు. జగన్ పాలనలో 200కు పైగా హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. ఏ కేసులోనూ పురోగతి కనిపించదు. ఏ కేసులోనూ నిందితులు బయటకు రారు. జగన్ కు కావాల్సింది ఏమిటంటే మతాల మధ్య గొడవలు సృష్టించాలి. ఆ గొడవల్లో పాలన గురించి ఎవరూ పట్టించుకోరు. మనం కొట్టుకోవాలి. ఆయన సంతోషపడాలి. శాంతిభద్రతలను కాపాడటంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంతో శాంతిభద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యం ఇస్తాం.

* జగన్ ది ద్వంద నీతి

జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు విశాఖపట్నం విమానాశ్రయంలోనే ఈగలు తోలుకుంటుంటే ఇప్పుడు భోగాపురం అవసరమా అన్నాడు. భోగపురం రద్దు చేస్తానని చెప్పాడు. విమానాశ్రయం పేరిట భారీగా భూ కుంభకోణాలు, ఇన్ సైడర్ ట్రేడింగ్ లు జరిగాయి అని చెప్పాడు. దీంతో భోగాపురంతోపాటు చుట్టుపక్కల భూముల ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే అదనుగా తన అనుచర వర్గంతో భూములన్నీ తక్కువ ధరకే కొనుగోలు చేయించాడు. దొరికిన భూమి దొరికినట్లు కొన్నాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లికి చేయాలి మళ్లీ పెళ్లి అన్నట్లు చంద్రబాబు గారు ఎక్కడైతే శంకుస్థాపన చేశారో, మళ్లీ అక్కడే భోగాపురం గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రాయానికి శంకుస్థాపన చేశాడు. రివర్స్ టెండరింగ్ అని కలరింగ్ ఇచ్చిన వ్యక్తి... చంద్రబాబు గారి హయాంలో ఇచ్చిన జీఎంఆర్ కంపెనీకే మళ్లీ టెండరు కట్టబెట్టాడు. జగన్ ది అంతా ద్వందనీతి. అమరావతి విషయంలోనూ అలాగే మాట్లాడాడు. రాజధానికి 50 వేల ఎకరాలు కావాలని విపక్షంలో చెప్పిన వ్యక్తి, అధికారంలోకి రాగానే మూడు రాజధానుల డ్రామాకు తెరలేపాడు. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం అన్నాడు. ఇప్పటికీ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడు. జగన్ చేసే పనులను "నవనందులు" చేసే పనులు అంటారు. పూర్వం మగధ రాజ్యంలో చాణుక్య, చంద్రగుప్తుల కాలంలో నవనందులు చాలా హింస చేసేవారు. అల్లకల్లోలం చేసేవారు. అలాంటి నవనందుల ఆలోచనలున్న జగన్ ను ప్రజలే ఎదుర్కోవాలి. వచ్చే ఎన్నికల్లో సరైన వ్యూహం వేసి, వైసీపీతో పోరాటం చేయాలి.

* తొమ్మిదిసార్లు కరెంటు ఛార్జీలు పెంచాడు

జగన్ పాలనలో 9 సార్లు కరెంటు ఛార్జీలను పెంచాడు. రకరకాల పేర్లతో ఛార్జీలను వేశాడు. సామాన్యుడు స్విచ్ వేయాలంటేనే భయపడుతున్నాడు. కరెంటు తీగను పట్టుకుంటే కాదు.. కరెంటు స్విచ్ షాక్ తగులుతుందని భయపడాల్సిన పరిస్థితులు వచ్చాయి. దీని కోసం ఇంట్లో ఉన్న ఏసీలను, ఫ్రిజ్ లను వేసవిలో ఆపాల్సిన పనిలేదు. మే 13వ తేదీన ఫ్యాను ను ప్రజలంతా కలిసి ఆపితే ఈ విద్యుత్ బాదుడు తప్పుతుంది. చిన్న గులకరాయికి పెద్ద ప్లాస్టర్ వేయించుకొని జగన్ తిరుగుతున్నాడు. రామతీర్థంలో రాముల వారి విగ్రహం తల నరికేస్తే అది గాయం కాదు.. కడపలో బాబాయ్ మీద గొడ్డలి వేటు పడితే అది గాయం కాదు.. అమర్నాథ్ అనే 15 ఏళ్ల బాలుడ్ని తగులపెట్టేస్తే అది గాయం కాదు.. తనకు తగిలితేనే గాయం... ఆయనకి మాత్రమే బాధ.

* నెల్లిమర్లకు తోడుగా నిలుస్తాం

ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం నాకు తెలుసు. ఇక్కడి ప్రతి సమస్య నాకు తెలుసు. మూడు జిల్లాల్లో వలసలు ఆగి, స్థానికంగా ఉపాధి పెరగాలి. నెల్లిమర్ల జూట్ మిల్లు అవాంతరాలు లేకుండా తిరగాలి. ప్రతి చేనుకీ నీరు – ప్రతి చేతికీ పని అనేది కూటమి ఉమ్మడి లక్ష్యం. భోగపురాన్ని ఆనుకొని ఉన్న కీలకమైన ప్రాంతం నెల్లిమర్ల. వైసీపీ నాయకులు ఇక్కడికి వచ్చి ఏం దోచుకోవాలని, ఎంత దోచుకోవాలి అన్న కుతంత్రాలు వేస్తారు. స్థానికులు ఇళ్లు కట్టుకుందామంటే స్థలం లేకుండా పోయింది. జగన్ తో పాటు అతడి నాయకులు వేల ఎకరాలు కొనేసి, వారి దగ్గర పెట్టుకున్నారు. స్థానికులకు స్థలాలు కరవయ్యాయి. తారకరామ తీర్థ సాగర్ ఈ ప్రాంతవాసులకు తీరని కల. పూసపాటిరేగ, భోగాపురానికి సాగునీరు, తాగునీరు కోసం మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టును వైసీపీ గత అయిదేళ్లలో కన్నెత్తి చూడలేదు. కూటమి ప్రభుత్వంలో ఈ ప్రాజెక్టును ఆగమేఘాల మీద పూర్తి చేస్తాం. నష్టపోయిన ప్రతి రైతుకు ఆర్ అండ్ ఆర్ ప్రోగ్రాం కింద న్యాయం చేస్తాం. ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ సమస్యలు ఉన్నట్లే మన్యాలపేటలో కిడ్నీ వ్యాధి గ్రస్తులు ఎక్కువ అయ్యారు. నీటిలో సెల్స్ ఫ్లోరైడ్, మెగ్నీషియం ఉందని తేలింది. ఇక్కడ స్థానిక వైద్యం మెరుగుపడాలి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పడకల ఆస్పత్రి తీసుకొస్తాం. చంపావతి ఇసుక దోపిడీకి చరమగీతం పాడాలి. ఇసుక దోపిడీ ఆపాలంటే కూటమి ప్రభుత్వం రావాలి. పంచాయతీ అనుమతులు లేకుండానే ఇసుకను ఇష్టానుసారం దోచేస్తున్నారు. ఉన్న వాడి దగ్గరే డబ్బులు పెరుగుతున్నాయి. సామాన్యుడు సామాన్యుడిలాగే ఉండిపోతున్నాడు.

* సబ్ ప్లాన్ నిధులు మళ్లించము


స్థానిక ఎమ్మెల్యే బొడ్డుకొండ అప్పలనాయుడి భూ అక్రమాలకు చెక్ పెడతాం. మత్స్యకారులకు చెందిన భూములు లాక్కున్నారు. పాలనలో ఒక్క రోడ్డు వేయలేదు. కొండలు, గుట్టలు మొత్తం దోచేశారు. 2019లో భోగాపురం కడుతున్నాం అని తెలియగానే, భూముల్లో అవకతవకలు జరిగాయి. ఇతడి అక్రమాలకు కళ్లెం వేస్తాం. కూటమి ప్రభుత్వంలో సబ్ ప్లాన్ ఫండ్స్ ను వారికే ఖర్చు చేస్తాం. ఎస్సీలకు చెందిన 27 పథకాలు పునరుద్ధరిస్తాం. అంబేద్కర్ విదేశీ విద్యా పథకం పేరును అలాగే అమలు చేస్తాం. తూర్పుకాపులు ఇతర ప్రాంతాల్లో ఓబీసీల్లో చేర్చాలని కోరుతున్నారు. దీనిపై ప్రత్యేకంగా మాట్లాడి, తగిన విధంగా పరిష్కరిస్తాం. వ్యర్థాలను శుద్ధి చేయకుండా బయటకు వదిలే వారిపై చర్యలు తీసుకుంటాం. మత్స్యకారులకు తగిన ఉపాధి చూపించే బాధ్యత తీసుకుంటాం. చింతపల్లిలో జెట్టి రావాల్సిన అవసరం ఉంది. ప్రతి 30 కిలోమీటర్లకు చిన్న, పెద్ద జెట్టీలు తీసుకొచ్చేలా చూస్తాం. యువతకు స్కిల్ డవలప్ మెంట్ గణన చేస్తాం. తాగు, సాగు నీరుకు స్థానికంగా 4 చెక్ డ్యాంలు అవసరం ఉంది. అవి నిర్మించేలా చొరవ తీసుకుంటాం. స్టీవ్ జాబ్స్ చెప్పినట్లు నీకు ఏం కావాలో అది అడగాలి అంటారు. నేను అడుగుతున్నాను.. నేను ప్రజల్ని అభ్యర్థిస్తున్నాను. 25 సంవత్సరాల భవిష్యత్తు మీకు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాను. వచ్చే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడండి" అన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024


# ప్రజలు అధికారం ఇస్తే... జగన్ దోపిడీకి లైసెన్స్ అనుకున్నాడు



* అయోధ్యలో రామాలయం కడితే... రామ తీర్థంలో రాములోరి తల తీసేశారు
* 160 దేవాలయాల మీద దాడులు, విధ్వంసాలు మినహా ప్రజలకు చేసింది లేదు
* ఈ దోపిడీదారుడు ఎవరు అడ్డొచ్చినా వదలడు
* రాష్ట్రం కోసం మూడు పార్టీలు కలిశాం.. త్యాగాలు చేశాం
* సైకో పోవాలి.. రాష్ట్రం బాగవాలి అన్నదే మా ధ్యేయం
* నెల్లిమర్ల వారాహి విజయ భేరీ సభలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'ఎన్డీఏ సర్కారు అయోధ్యలో రామాలయం కడితే.. రాష్ట్రంలో సైకో జగన్ రామ తీర్థంలో రాముడి తల తీసివేశాడు. ఉత్తరాంధ్రకు ఒక్క ప్రాజెక్టు తేలేదు. శంకుస్థాపనల మీద శంకుస్థాపనలు చేయడం మినహా పని చేసింది లేదు. ప్రజలు అధికారం ఇస్తే అహంకారంతో విధ్వంసం సృష్టించి దోపిడికి లైసెన్స్ ఇచ్చినట్టు ఫీలయ్యాడు. అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్నాడు. అలాంటి వ్యక్తిని ప్రజలు చిత్తు చిత్తుగా ఓడించాల'ని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పిలుపునిచ్చారు. ఈ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాలపై దాడులు, విధ్వంసాలు మినహా ప్రజలకు చేసింది శూన్యమన్నారు. బుధవారం నెల్లిమర్ల నియోజక వర్గం సింగవరంలో నిర్వహించిన వారాహి విజయ భేరీ సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. సభకు హాజరైన అశేష జనవాహినిని ఉద్దేశించి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ప్రసంగిస్తూ... "2021లో రామతీర్థంలో దుండగులు రాముడి తల నరికివేసిన సందర్భంగా నెల్లిమర్ల వచ్చాను. మరోసారి ఇప్పుడు ఇక్కడికి వచ్చాను. ప్రజల ఉత్సాహం చూస్తుంటే నెల్లిమర్ల దశ దిశ మారడం ఖాయంగా కనబడుతోంది. రాష్ట్రంలో దేవాలయాల మీద, అర్చకుల మీద దాడులు చేస్తున్నారు. ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం. పోలీసులు ముఖ్యమంత్రిపై విమర్శ చేస్తే గోడలు దూకి వచ్చి మరీ అరెస్టు చేస్తారు. దేవుడి తల తీసేస్తే మాత్రం మాట్లాడరు. చివరికి ప్రశ్నించినందుకు నా మీద కేసు పెట్టారు. దేవుడికి అన్యాయం జరిగిందని చెబితే కేసు పెట్టి లోపల వేస్తానన్న పిచ్చి తుగ్లక్ పాలన రాష్ట్రంలో ఉంది. ప్రజలు దీన్ని కొనసాగిస్తారా? నిన్న బస్సు యాత్రలో ఉత్తరాంధ్ర వచ్చాడు. ఉత్తరాంధ్రకు ఈ సైకో జగన్ చేసింది ఏంటి? ఒక్క ప్రాజెక్టు తెచ్చాడా? ఒక్కరికి ఉపయోగం ఇచ్చాడా? ఒక్క ఆడపడుచుకు న్యాయం చేశాడా? ఎవరికి న్యాయం చేసింది లేదుగాని కోతలు మాత్రం కోస్తున్నాడు. ఉత్తరాంధ్ర మీద ప్రేమతో భోగాపురంలో ఎయిర్ పోర్టు పెట్టాను. 2,750 ఎకరాల భూమి సేకరించి శంకుస్థాపన చేశాను. సైకో జగన్ శంకుస్థాపన మీద శంకుస్థాపన చేయడం మినహా పని మాత్రం చేసింది లేదు. టీడీపీ తిరిగి అధికారంలోకి వస్తే 2025కి భోగాపురం విమానాశ్రయం పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి శ్రీకారం చుడతాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు పూర్తి చేస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. అది జరగాలంటే పోలవరం పూర్తి కావాలి. ఉత్తరాంధ్రకు నీరు రావాలి. ఈ దుర్మార్గ ముఖ్యమంత్రి అందరి కలలు చెరిపేసే పరిస్థితి తెచ్చాడు.



* రాష్ట్రాన్ని దోచుకున్న బందిపోటుని తరిమికొట్టాలి

ఒక ముఖ్యమంత్రి అధికారంలోకి వస్తే ప్రజలకు మంచి చేయాలనుకుంటాడు. ఈ ముఖ్యమంత్రి మాత్రం అధికారాన్ని విధ్వంసం, దోపిడికి లైసెన్స్ లా భావిస్తున్నాడు. ఇష్టానుసారం ప్రవర్తిస్తున్నాడు. ప్రజల కోసం విలాసవంతమైన జీవితం వదులుకుని వచ్చిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం వచ్చిన వ్యక్తి. జగన్ కి శ్రీ పవన్ కళ్యాణ్ గారికీ పోలిక ఉందా? తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడి జైలుకి వెళ్లి వచ్చిన వ్యక్తి జగన్. ప్రజల కోసం నిస్వార్థంగా రోడ్డెక్కి మీరు తిట్టినా వెనుదిరగకుండా దూసుకుపోతున్న వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. 44 ఏళ్ల అనుభవం ఉన్న నేను, శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ జగన్ తో ఎందుకు తిట్టించుకోవాలి. ఈ దోపిడిదారుడు ఎవరు అడ్డొచ్చినా వదలడు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, నేను మాత్రం వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించి భూస్థాపితం చేసే వరకు వదిలిపెట్టం. సింహం సింగిల్ గా వస్తుందంటున్నాడు. ఈ ముఖ్యమంత్రి అహంకారం, అవినీతి డబ్బుతో ప్రజల ముందుకు వస్తున్నాడు. బందిపోటులా దోచుకున్న అవినీతి సొమ్ముతో వస్తున్నాడు. ఇలాంటి బందిపోటుని తరిమికొట్టడానికి అంతా ఏకం కావాలా లేదా? 2014లో తండ్రి శవంతో రాజకీయాల్లోకి వచ్చాడు. 2019లో బాబాయ్ శవంతో రాజకీయం చేశాడు. ఇప్పుడు గులకరాయి డ్రామాతో వస్తున్నాడు. 13వ తేదీ సాయంత్రం వరకు ఈ డ్రామా సాగుతుంది.

* రాష్ట్ర ప్రజల ఆదాయం తగ్గింది.. ఖర్చులు పెరిగాయి

ఉత్తరాంధ్ర ద్రోహి జగన్మోహన్ రెడ్డి. 24 రోజుల క్రితం ఇడుపులపాయలో బస్సు యాత్ర మొదలుపెట్టి రాష్ట్రం మొత్తం తిరిగాడు. యాత్ర మొత్తంలో ఈ ఊరికి ఇది చేశాను అని చెప్పిన దాఖలాలు లేవు. వైసీపీ పాలనలో చిన్న పరిశ్రమ వచ్చిందా? ఒక్క నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేశాడా? ఇళ్లు కడుతున్నానని అడవుల్లో, శ్మశానాల్లో వసతులు లేకుండా కట్టాడు. తాను మాత్రం విశాఖలో రూ.500 కోట్లతో విలాసవంతమైన భవంతి కట్టుకున్నాడు. అందరూ బాగుపడిపోయారు అని చెబుతున్నాడు. రాష్ట్రంలో ప్రజల ఖర్చులు పెరిగాయి. ఆదాయం మాత్రం పెరిగింది లేదు. ప్రజల జీవన ప్రమాణం తగ్గిపోయింది. దీనికి ఈ అసమర్థుడి చేతకాని పాలనే కారణం. పరిపాలన అంటే సంపద సృష్టించడం. ఆదాయం పెంచి సంక్షేమానికి ఖర్చు చేయాలి.

* పులివెందుల ప్రజల్ని ఏ ముఖం పెట్టుకుని ఓటడుగుతావు జగన్

మేము జనసేన, బీజేపీ, టీడీపీ కలిశాం. మేము ముగ్గురం కలిసేది పదవుల కోసం కాదు. ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలబడాలి అని మూడు పార్టీలు తగ్గాం. త్యాగాలు చేశాం. మా త్యాగాల ధ్యేయం ఒక్కటే సైకో పోవాలి. రాష్ట్రం బాగవాలి. ప్రజలు మా మీద అభిమానాన్ని ఓట్ల రూపంలో వేసి మూడు పార్టీల అభ్యర్థులను గెలిపించాలి. ఈ రోజు మరోసారి జగన్ 175కి 175 అని చెబుతున్నాడు. నెల్లిమర్ల నుంచి సవాలు విసురుతున్నా వై నాట్ పులివెందుల. పులివెందులలో ఈ ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతాడు. బాబాయ్ ని చంపానని అడుగుతాడా?

* నెల్లిమర్లలో కొండలు మింగేసిన అనకొండ

జగన్ విశాఖలో రుషికొండను ఆక్రమించుకుంటే.. ఇక్కడ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు నెల్లిమర్ల నియోజకవర్గంలో కొండలన్నీ అనకొండలా మింగేశాడు. తంగుడబిల్లిలో 10 ఎకరాల విస్తీరణలో ఉన్న కొండను తవ్వేసి గ్రావెల్ విచ్చలవిడిగా దోచేశాడు. శ్రీమతి లోకం మాధవికి గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి గెలిపించండి. సీటు త్యాగం చేసిన బంగార్రాజు భవిష్యత్తు మేము చూసుకుంటాం. అలాగే త్యాగాలు చేసిన జనసేన నాయకులను గుర్తించి ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తాం. జనసేన, టీడీపీ, బీజేపీల్లో ఉన్న సమర్థ నాయకత్వాన్ని గుర్తించి ప్రభుత్వంలో భాగస్వామ్యం చేసే బాధ్యత తీసుకుంటాం.



* రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నదుల అనుసంధానం బాధ్యత తీసుకుంటాం. పోలవరం పూర్తి చేస్తాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి చేస్తాం. తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు వచ్చే ప్రభుత్వంలో పూర్తి చేస్తాం. భోగాపురంలో విమానాశ్రయ నిర్మాణం పూర్తి చేస్తాం. నెల్లిమర్లను పారిశ్రామిక హబ్ గా మారుస్తాం. జూట్ మిల్ బాధితుల్ని ఆదుకుంటాం. సూపర్ సిక్స్ తో ప్రజలందరికీ న్యాయం చేస్తాం. కూటమి అభ్యర్థుల్ని గెలిపించండి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం" అన్నారు. ఈ సభలో నెల్లిమర్ల ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి లోకం మాధవి, విజయనగరం ఎంపీ అభ్యర్థి శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు, మూడు పార్టీల నేతలు శ్రీ కర్రోతు బంగార్రాజు, శ్రీమతి పడాల అరుణ, శ్రీ బి. శ్రీధర్ పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024









## వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపేద్దాం

★ జగన్ లాంటి అవినీతిపరుణ్ణి ఇంటికి పంపేద్దాం
★ ప్రజా స్పందన చూస్తుంటే కూటమి విజయం ఖాయమైపోయింది
★ వైసీపీ అవినీతి కోట బద్దలవుతోంది
★ ప్రజలు మార్పు కోరుకొంటున్నారు
★ డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ అత్యవసరం
★ కూటమి ప్రభుత్వం ప్రజల కోసం నిండు మనసుతో పని చేస్తుంది
★ విజయనగరం ప్రజాగళం బహిరంగసభలో శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: "విజయనగరం జిల్లాలో లభించిన అపూర్వ స్వాగతం చూస్తే కూటమి విజయం ఖాయమైపోయిందని అర్థమైంది. మీ ప్రేమాభిమానాలు చూసి జగన్ వెన్నులో వణుకు పుట్టింది. జగన్ లాంటి అవినీతి పరుడు, గూండాను బంగాళా ఖాతంలో కలిపేయాలంటే కూటమి అధికారంలోకి రావాలి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అవినీతి కోటను బద్దలు కొట్టి... కూటమి ప్రభుత్వాన్ని స్థాపిస్తున్నామ"ని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం విజయనగరంలో నిర్వహించిన ప్రజా గళం బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ... "విజయనగరం ప్రజలు చూపించిన ప్రేమ, అభిమానం జీవితాంతం గుండెల్లో పెట్టుకుంటాను. ఉత్తరాంధ్ర యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోసం రోడ్ల మీదకు వచ్చారు. మీ గుండె చప్పుడు వినే... 2022లో వైసీపీ వ్యతిరేక ఓటు చీలకూడదని మాట్లాడాను. అందులో భాగంగానే తెలుగుదేశం– జనసేన– బీజేపీ పార్టీలు కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్తున్నాము. మూడు పార్టీలు కలిసి వస్తే జగన్ లాంటి అవినీతిపరుణ్ణి గద్దె దించవచ్చు. దానికి గుండె బలం, మేధస్సు కావాలి. ఈ జనసమూహాన్ని చూస్తే మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మార్పును ఎన్నికల్లో చూపించి వైసీపీని ఇంటికి పంపిద్దాం.

### * రాష్ట్ర భవిష్యత్తు కోసం కలిశాం

జనసేన– తెలుగుదేశం– బీజేపీలు కూటమిగా ఏర్పడి కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నాం. ఈ కలయిక మా స్వార్థం కోసం కాదు. రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం. నిన్న పిఠాపురంలో నామినేషన్ వేశాను. నా అఫిడవిట్ లో నాకు ఎంత ఆస్తి ఉందో చూపించాను. దాదాపు రూ. 75 కోట్లు వరకు పన్నులు కట్టాను. నాకు డబ్బులు అవసరం లేదు. ప్రజలకు మంచి భవిష్యత్తు ఉండాలని సేవా నాయకత్వం ఇవ్వడానికి మీ కోసం నిలబడ్డాము. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒడిదుడుకుల్లో ఉంది. అప్పుల్లో కూరుకుపోయింది. విద్య, వైద్య, ఉపాధి అవకాశాల్లో వెనుకబడిపోయింది.

ఒక్క గంజాయి స్మగ్లింగ్ లోనే నెంబర్ వన్ గా వెలుగుతోంది. చాలా మంది యువత గంజాయి మత్తులో పడి జీవితాలను, భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. కన్నవారికి కన్నీరు మిగులుస్తున్నారు. ఈ మహమ్మారిని రాష్ట్రం నుంచి తరిమేయాలంటే యువతకు బలమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఉద్యోగ, ఉపాధి కల్పిస్తే ఎలాంటి మాదకద్రవ్యాల అవసరం లేదు. డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ అత్యవసరం. యువతకు సరైన ప్రోత్సాహం ఇస్తే వారికి విజయమే వ్యసనంగా మారుతుంది. అలా జరగాలంటే కేంద్రంలో మోదీగారి లాంటి బలమైన నాయకత్వం... రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలి. రాష్ట్రానికి సుస్థిర పాలన అందాలంటే కూటమి ప్రభుత్వమే రావాలి. కూటమి తరఫున విజయనగరం లోక్ సభ అభ్యర్థిగా శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు, విజయనగరం శాసనసభ నియోజకవర్గం నుంచి శ్రీమతి అదితి గజపతిరాజు పోటీ చేస్తున్నారు. వీరిని భారీ మెజార్టీతో గెలిపించాల"ని కోరారు.

## ఒక్క ఛాన్స్ జగన్ కి ఇదే ఆఖరి ఛాన్స్




* ప్రజల చేతిలో వైసీపీకి శవ యాత్ర తప్పదు
* ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే వరకు నిద్రపోము
* జగన్ చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మొద్దు
* ఇప్పుడు ఓటుకి పది వేలు ఇస్తాడు.. గెలిచాక లక్ష దోచేస్తాడు
* దోపిడి ఆగాలంటే దగాకోరు ప్రభుత్వం పోవాలి
* విజయనగరం ప్రజాగళం సభలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు

శతఘ్ని న్యూస్: 'ఒక్క ఛాన్స్ ఒక్క ఛాన్స్ అన్న జగన్ కి ఇదే ఆఖరి ఛాన్స్. రాష్ట్రాన్ని నాశనం చేసిన వైసీపీకి వచ్చే ఎన్నికల్లో ప్రజలు శవయాత్ర చేయబోతున్నారు. ఓటు అనే వజ్రాయుధాన్ని ఉపయోగించి సిద్ధం అంటూ ఊళ్ల మీద పడిన సైకో జగన్ ని ఓడించడానికి జనం సిద్ధమైపోయార'ని టీడీపీ జాతీయ అధ్యక్షులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో అరాచక, విధ్వంసక దోపిడీలకు కారణం అయిన ఈ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేసే వరకు వదలమన్నారు. ఈ ముఖ్యమంత్రి రాష్ట్రానికే భారం అని అన్నారు. ప్రజలకు మంచి చేయడం జనసేన, టీడీపీ, బీజేపీ నాయకత్వంతోనే సాధ్యమని తెలిపారు. బుధవారం రాత్రి విజయనగరంలో జరిగిన ప్రజాగళం సభలో జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ "ఈ ముఖ్యమంత్రి గత రెండు ఎన్నికల్లో శవ రాజకీయంతో ప్రజల ముందుకు వచ్చాడు. ఈసారి గులకరాయి డ్రామా మొదలుపెట్టాడు. ఈ ప్రభుత్వానికి పాడె కట్టించేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. జగన్.. నీ రాజకీయాలు అయిపోయాయి. రాబోయేది కూటమి ప్రభుత్వమే. ప్రమాణస్వీకారానికి ముహూర్తం కూడా సిద్ధం చేస్తున్నాం. గత ఎన్నికల్లో పాదయాత్రగా వచ్చాడు. బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెడితే ఐసైపోయి ఓటు వేశారు. ఒక్కరికి ఉద్యోగం ఇచ్చింది లేదు. ఉత్తరాంధ్రకు ఒక్క ఇండస్ట్రీ తెచ్చింది లేదు. నీటిపారుదల ప్రాజెక్టు పూర్తి చేసింది లేదు. మీ అరాచక పాలనకు ప్రజల్లో తిరుగుబాటు వచ్చింది. వైసీపీకి డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయం. విజయనగరం రాజ కుటుంబం సింహాచలం ట్రస్ట్ బోర్డు తీసివేసేందుకు ప్రయత్నించారు. మాన్సాస్ ట్రస్ట్ మీదే అవినీతి ఆరోపణలు చేశారు. శ్రీ అశోకగజపతి రాజుని వేధించినందుకు జగన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు, నా మీద నమ్మకానికి శ్రీ మోదీ గారి భరోసా తోడుంది. ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలబడాలి అన్న లక్ష్యంతోనే మూడు పార్టీలు కలిశాం.

### * ఉత్తరాంధ్రను వంచించారు

ఉత్తరాంధ్రను జగన్ ఘోరంగా వంచించారు. టీడీపీ హయాంలో సాగు నీటి ప్రాజెక్టులకు రూ. 2 వేల కోట్లు ఖర్చు చేశాం. ఈ ఐదేళ్లలో జగన్ చేసిన ఖర్చెంతో చెప్పగలడా? వంశధార, నాగావళి అనుసంధానానికి వెళ్లాం. పోలవరం పూర్తి చేసి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ద్వారా ఉత్తరాంధ్రను సస్య శ్యామలం చేయాలనుకున్నాం. గత ఐదేళ్లలో నిత్యవసర ధరలు పెరిగాయి. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెరిగాయి. మద్యపాన నిషేధం అని చెప్పి మోసం చేశారు. మద్యం ధర పెంచేశారు. ఆర్టీసీ రేట్లు పెంచేశాడు. పన్నులు విపరీతంగా వేశాడు. రాష్ట్రంలో పేదవాడి బతుకు భారంగా తయారయ్యే పరిస్థితి వచ్చింది. జగన్ జలగ్గా మారి మీ జీవితాలు నాశనం చేశాడు. ఎన్నికలకు 18 రోజుల సమయమే ఉంది. ప్రజలంతా జనసేన, టీడీపీ, బీజేపీ జెండాలు పట్టుకుని కూటమి గెలుపు కోసం పని చేయండి. మీ బంగారు భవిష్యత్తుకి బాటలు వేసి రుణం తీర్చుకుంటాం. బాదుడు లేని ప్రభుత్వాన్ని ఇస్తాం. నిత్యవసర వస్తువుల ధరలు తగ్గిస్తాం. రెండు రోజుల్లో మేనిఫెస్టో ఇవ్వబోతున్నాం. మీ జీవితాల్లో వెలుగులు తెస్తాం. దగా కోరు ప్రభుత్వం పోవాలి. దోపిడి ఆగాలి.

### * ప్రజల్ని దోచుకున్న ప్రతి ఒక్కరినీ ప్రజా కోర్టులోనే శిక్షిస్తాం


జగన్ ది క్లాస్ వార్ కాదు క్యాష్ వార్. డబ్బు మొత్తం ఆయన దగ్గరే ఉంది. పేదలు మాత్రం నిరుపేదలు అయ్యారు. జగన్ ఆయన దళారులు రాష్ట్రాన్ని దోచుకున్నారు. ప్రజల్ని దోచుకున్న ప్రతి ఒక్కరినీ అదే ప్రజా కోర్టులో పెట్టి శిక్షిస్తాం. మేము సమర్ధవంతంగా, నీతివంతంగా పని చేసి మీ కష్టాలు తీరుస్తాం. కూటమి ప్రభుత్వంలో విద్యుత్ ఛార్జీలు పెరగవు. ఎలాంటి పన్నులు పెంచం. రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తీసుకుంటాం. ఈ అహంకారి, సైకో జగన్ చివరికి పోలీసులకు జీతాలు కూడా ఇవ్వడం లేదు. పోలీసులకు పీఎఫ్, టీఏ, డీఏలు ఇచ్చింది లేదు. పోలీసులకు జీతాలు, పీఆర్సీ రావాలంటే కూటమి ప్రభుత్వమే రావాలి. కూటమి వస్తేనే ఉద్యోగస్తులకు భవిష్యత్తు. జగన్ ఉద్యోగులను భయకంపితుల్ని చేశాడు. ఆరు లక్షల మంది ఉద్యోగులు పీఆర్సీ కూడా తీసుకోలేకపోయారు. వచ్చే జీతాలు కూడా తగ్గించేందుకు ప్రయత్నం చేసే వ్యక్తి జగన్. నార్త కొరియా అధ్యక్షుడు కిమ్ సోదరుడు జిమ్ జగన్మోహన్ రెడ్డి. ఎవరు నవ్వినా సహించలేడు. ఎవరి దగ్గర డబ్బులున్నా ఓర్చలేడు. అంతా ఏడుస్తూ ఉండాలి ఆయనొక్కడే ఆనందంగా ఉండాలి. అందర్నీ బాధ పెట్టడం భయభ్రాంతుల్ని చేయడం వేధించడం ఈ జగన్ నైజం.

### * బొత్స కుటుంబం దోచేస్తే.. వీరభద్రస్వామి ఊడ్చేశారు

విజయనగరం జిల్లాను బొత్స కుటుంబం దోచేసింది. ఎమ్మెల్యేలు., ఎంపీలు, మంత్రులు ఒకే కుటుంబానికి దక్కించుకుని ఏకచత్రాధిపత్యం చేయాలనుకున్నారు. మేము సాధారణ కుటుంబాల నుంచి సమర్ధ నాయకత్వాన్ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాం. బొత్స దోచుకోగా మిగిలింది ఊడ్చేయడానికి వీరభద్రస్వామి వచ్చాడు. ఈ ఎమ్మెల్యే బినామీలు సెంటు భూమి దొరికినా వాలిపోతారు. అపార్టమెంట్లు కడితే కమిషన్ల కోసం వాలిపోతారు. లే అవుట్లు వేయాలన్నా వాటాలు ఇవ్వాలి. ఇప్పుడు మీ పాసుపుస్తకాల మీద జగన్ ఫోటో చేరింది. కొత్త చట్టంలో మీ దగ్గర మీ భూమి రికార్డులు ఉండవు. అంతా ఆన్ లైనే. జగన్ రికార్డులు మార్చేస్తే మీ జీవితాలు తారుమారైపోతాయి. విజయనగరంకి అంతా మంచి చేస్తాం. మాన్సాస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడిచే మహారాజ కళాశాల ప్రైవేటుపరం కానీయం. మహారాజ ఆసుపత్రి పేరు మా ప్రభుత్వం రాగానే పునరుద్ధరిస్తాం. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా రక్షిత మంచినీరిస్తాం.అధికారంలోకి రాగానే టిడ్కో ఇళ్లు అందరికీ ఉచితంగా ఇస్తాం. పేద వారికి రెండు మూడు సెంట్లు భూమిచ్చి ఇళ్లు కట్టిస్తా. శ్రీ మోదీ గారి అండతో పేదరికం లేని మొదటి రాష్ట్రంగా రాష్ట్రాన్ని తయారు చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. జగన్ తండ్రే అతన్ని భరించలేక బెంగళూరు పంపేశాడు. తల్లికి అన్నం పెట్టని ఈ వ్యక్తి ఆడబిడ్డల్ని ఆదుకుంటాడా? తల్లిని ఎన్నికల ముందు వాడుకుని వదిలేశాడు. చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకపోగా అప్పు రాసి చెల్లిని బ్లాక్ మెయిల్ చేయాలని చూస్తున్నాడు. చివరికి చెల్లి పుట్టుకనే ప్రశ్నించిన ఇంత నీచుడ్ని ఎన్నడూ చూడలేదు. ఇలాంటి వ్యక్తి రాజకీయాలకు అర్హుడా ప్రజలు ఆలోచించుకోవాలి. తెలుగు కళామతల్లికి అందించిన సేవలకు గాను కేంద్రం నుంచి పద్మవిభూషణ్ అందుకున్న శ్రీ చిరంజీవిగారు, శ్రీ రాజమౌళి లాంటి వారికి అవమానం చేశారు. ఎవరైనా నోరువిప్పితే తిరగనివ్వం అనే పరిస్థితికి తెచ్చారు. వీరి నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. వచ్చే ఎన్నికల్లో కౌరవ వధ తప్పదు. కౌరవ సభను గౌరవ సభగా మార్చాకే తిరిగి వస్తానన్న మాట నెరవేర్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలి. ఓటుకి పది వేలు అయినా ఇచ్చి ఓటు వేయించుకుంటాడు. గెలిచాక లక్ష దోచుకుంటాడు. ఈ జగన్ ని చిత్తుగా ఓడించండి. కూటమి అభ్యర్థులను గెలిపించండి" అన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024






# జగన్ అరెస్ట్.. మోడీ గ్యారెంటీ..

* 30 కేసుల్లో బెయిల్ మీద బయట తిరుగుతున్న వ్యక్తి ముఖ్యమంత్రి
* ఎన్నికల తర్వాత తిరిగి జైలుకి వెళ్లడం ఖాయం
* వైసీపీ పాలనలో రాష్ట్రంలో అరాచకాలు పెచ్చుమీరాయి
* శాంతిభద్రతలు క్షీణించాయి
* ఐదు కోట్ల ఆంధ్రులకి భరోసా కల్పించేందుకే కూటమిగా వస్తున్నాం
* జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి ప్రభుత్వం సుస్థిర పాలన అందిస్తుంది
* కాకినాడ ఎంపీ అభ్యర్థి శ్రీ ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ సందర్భంగా జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్

శతఘ్ని న్యూస్: తప్పు చేసినవారంతా శిక్ష అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని బల్మార్ ఎన్నికల సభలో ప్రధాని శ్రీ మోదీ గారు చెప్పారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 30కి పైగా కేసుల్లో బెయిల్ మీద బయట తిరుగుతున్నాడు. ఎన్నికల తర్వాత జగన్ ఖచ్చితంగా జైలుకి వెళ్తాడు. ఇది శ్రీ మోదీ గారి గ్యారెంటీ అని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఈ ఎన్నికలు ఐదేళ్ల కోసం కాదు.. భావితరాల భవిష్యత్తు కోసం అని తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి, అవినీతి, అరాచకాలు పెచ్చుమీరాయన్నారు. ఈ పరిస్థితుల్లో 5 కోట్ల ఆంధ్రలకు భరోసా ఇవ్వడానికే జనసేన, టీడీపీ, బీజేపీ కూటమిగా వస్తున్నట్టు చెప్పారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రానికి సుస్థిర పాలన అందిస్తామన్నారు. బుధవారం కాకినాడ పార్లమెంటు కూటమి బలపర్చిన జనసేన అభ్యర్థి శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ నామినేష్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ర్యాలీ నిర్వహించి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు వెంట రాగా శ్రీ ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు మీడియాతో మాట్లాడుతూ..

* కాకినాడ కకావికలం అయిపోయింది

వైసీపీ పాలనలో ప్రశాంతమైన కాకినాడలో రౌడీయిజం పెరిగిపోయింది. కాకినాడను గంజాయికి క్యాపిటల్ గా మార్చారు. చిన్న పిల్లలు కూడా గంజాయికి బానిసలుగా మారుతూ తల్లిదండ్రులకు క్షోభ మిగిల్చే పరిస్థితులు వచ్చాయి. లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతింది. గత ఎన్నికల్లో ప్రజలు జగన్ కు అద్భుత మెజారిటీ ఇస్తే.. రాష్ట్రంలో శాంతిభద్రతల్ని క్షీణ దశకు తెచ్చారు. ఐదేళ్లలో 30 వేల మంది మహిళలు అదృశ్యమైతే పట్టించుకునే నాథుడు లేడు. అవినీతి పెరిగిపోయింది. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరడం లేదు. ఈ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమి అవసరం అయ్యింది. రాష్ట్ర ప్రజలకు భవిష్యత్తు మీద నమ్మకాన్ని ఇచ్చేందుకు జనసేన, టీడీపీ, బీజేపీ కలసి వస్తున్నాం. రానున్న ఎన్నికల్లో అన్ని స్థానాల్లో విజయం సాధించి స్వీప్ చేయబోతున్నాం.

* కాకినాడకు బ్రాండ్ తేగలిగే వ్యక్తి ఉదయ్

టీ టైమ్ ఉదయ్ గా ప్రాచుర్యం పొందిన శ్రీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కూటమి పక్షాల మద్దతుతో కాకినాడ పార్లమెంటు అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ బ్యాలెట్ పత్రంలో టీ టైమ్ ఉదయ్ అని పేరు వచ్చేలా చూడాలని రిటర్నింగ్ అధికారికి విజ్ఞప్తి చేశాము. అందుకు అధికారుల సమ్మతి లభించింది. కాకినాడ నుంచి శ్రీ ఉదయ్ శ్రీనివాస్ గెలుపు, నగర ఎమ్మెల్యేగా శ్రీ కొండబాబు గెలుపు కీలకం. దిగువ మధ్య తరగతి నుంచి వచ్చిన శ్రీ ఉదయ్ టీ టైం ద్వారా దేశ వ్యాప్తంగా 25 వేల మందికి ఉపాధి కల్పించారు. 10 వేల మంది మహిళలు సొంతంగా వ్యాపారాలు ప్రారంభించారు. మధ్య తరగతి నుంచి వ్యాపారస్తులు తయారయ్యేలా చేశారు. ఉప్పాడ చీరలకు, వివిధ వృత్తులకు బ్రాండ్ తేగలిగిన వ్యక్తి. గాజు గ్లాసు గుర్తు మీద ఓటు వేసి ఆయన్ని గెలిపించాలి.

* ఈ ప్రశ్నలకు బదులిచ్చాకే సునీల్ ఓటడగాలి

వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న చలమలశెట్టి సునీల్ రూ. 400 కోట్లతో కాకినాడ అభివృద్ధి అంటూ హామీలు ఇస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలిచేందుకు గత నాలుగు నెలల్లో దోచేసిన డబ్బు సిద్ధం చేసుకుని ఇక్కడికి వచ్చారు. ఎన్నికల సమయంలో వచ్చి ఎన్నికలు అయిన తర్వాత వెళ్లిపోయే వ్యక్తి సునీల్. గత మూడు ఎన్నికల్లో మూడు పార్టీల నుంచి పోటీ చేసి ఓడిపోయాడు. ఒక్క పార్టీ నుంచే పోటీలో ఉంటే కనీసం ప్రజల్లో జాలి అయినా ఉండేది. కాకినాడ పార్లమెంట్ స్థానానికి చలమలశెట్టి సునీల్ సరైన వ్యక్తి కాదు, టీ టైం ఉదయ్ సరైన వ్యక్తి. ఓట్లు అడిగే ముందు చలమలశెట్టి సునీల్ కొన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి. కాపు రిజర్వేషన్లు ఇవ్వలేను అన్న వైసిపి నుంచి ఎందుకు పోటీ చేస్తున్నారు? 27 దళిత పథకాలు తీసేసి దళితులకు అన్యాయం చేసిన వైసీపీ అభ్యర్థిగా దళిత సోదరులకు ఏం సమాధానం చెప్తారు? స్థానిక సంస్థల్లో 34 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించి స్థానిక బీసీలను రాజ్యాధికారానికి దూరం చేశారు. బీసీ వర్గాలకు ఏం సమాధానం చెబుతారు? అలాగే రాష్ట్రంలో 30 వేల మంది మహిళలు అదృశ్యమయ్యారు. వీటన్నింటికీ సమాధానం చెప్పిన తర్వాత ప్రజలను ఓటు అడిగితే బాగుంటుంది. ఓటుకు రూ. 10 వేలు ఇచ్చి కొంటాం. ఎన్నికల కోసం రూ. 400 కోట్లు ఖర్చు చేస్తాం అంటే సరిపోదు. డబ్బులు ఇచ్చి జనసేన నాయకుల్ని కొనుక్కుంటున్నారు. వారంతా పట్టుమని పది ఓట్లు వేయించలేని నాయకులు. ఏ పదవి లేకపోయినా పదేళ్ల పాటు ప్రజల మధ్యే ఉన్నాం. ప్రజా క్షేత్రంలో నిలబడి ప్రజా సమస్యలపై పోరాడాం. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వనని చెప్పిన మాట నిలబెట్టుకున్నాను అని అన్నారు.

* జనహారతుల మధ్య భారీ రోడ్ షో

అంతకు ముందు కూటమి బలపర్చిన ఎన్డీఏ అభ్యర్థిగా నామినేష్ దాఖలు చేసేందుకు బయలుదేరిన శ్రీ ఉదయ్ శ్రీనివాస్ తో కలసి శ్రీ పవన్ కళ్యాణ్ గారు భారీ రోడ్ షో నిర్వహించారు. ఉదయం చేబ్రోలు లోని నివాసం నుంచి బయలుదేరి ఆడపడుచుల హారతులు, జనసైనికుల జేజేల మధ్య ర్యాలీగా తరలివెళ్లారు. జైత్ర యాత్రను తలపించేలా ఈ ర్యాలీ సాగింది. చేబ్రోలు నుంచి జాతీయ రహదారి మీదుగా కాకినాడ గుడా సర్కిల్, సర్పవరం జంక్షన్, భానుగుడి సెంటర్ మీదుగా కలెక్టరేట్ కి చేరుకున్నారు. దారిపొడుగునా ఆడపడుచులు హారతులు పట్టగా, మూడు పార్టీల కార్యకర్తలు జెండాలు చేతబూని పెద్ద సంఖ్యలో ర్యాలీ తీశారు. ప్రతి ఒక్కరికీ అభివాదం చేస్తూ శ్రీ పవన్ కళ్యాణ్ గారు ముందుకు సాగారు. అనంతరం కలెక్టరేట్ లో కాకినాడ జిల్లా అధ్యక్షులు శ్రీ తుమ్మల రామస్వామి, కాకినాడ సిటీ టీడీపీ అభ్యర్థి శ్రీ కొండబాబు, న్యాయవాదులతో కలసి శ్రీ ఉదయ్ శ్రీనివాస్ నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారికి అందచేశారు.

# అవినీతి వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపండి.. కూటమి అభ్యర్థి బొలిశెట్టి పిలుపు



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: సంక్షేమ ముసుగులో ఎస్సీ బీసీ కార్పొరేషన్ల రుణాలను దారి మళ్లించి అవినీతి సామ్రాజ్యాన్ని నెలకొల్పుకున్న వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపాలని తాడేపల్లిగూడెం అసెంబ్లీ కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారం భాగంగా తాడేపల్లిగూడెం లోని 13వ వార్డు శివాలయం రోడ్ లో బుధవారం ఉదయం ఆయన ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. నా ఎస్సీలు నా బీసీలు అంటూనే దళితులను చంపి ఇంటికి పార్సిల్ గా చేసిన వారిని కూడా పెట్టుకు తిరుగుతున్న నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని మరోసారి ఆయన మాయమాటలు నమ్మడానికి ఎస్సీలు బీసీలు సిద్ధంగా లేరని బొలిశెట్టి అన్నారు. మున్సిపాలిటీలో కనీస అవసరాలు అయినా త్రాగునీరు కూడా అందించలేని స్థితిలో పాలన కొనసాగుతుందని ఐదేళ్ల పాలనలో కనీసం రోడ్లపై గుంతలు కూడా పోర్చలేని స్థితిలో ఇక్కడి పరిపాలన కొనసాగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. మధ్యతరగతి ప్రజల సొంతింటి కలలను దూరం చేసిన ఘనత చిన్న నిర్మాణాలకు సైతం కేటాక్స్ పేరుతో వసూళ్లకు పాల్పడ్డ వైసిపి అభ్యర్థి కొట్టి సత్యనారాయణ ను ప్రజలు ఇంటికి పంపే సమయం ఆసన్నమైందన్నారు. శివాలయం వీధిలో సమస్యలను స్థానికులు కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ కు వివరించగా కూటమి ప్రభుత్వం రాగానే ప్రతి సమస్యను పరిష్కరించి తాడేపల్లిగూడెంను అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. కార్యక్రమంలో ఈత కోట తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024





## నవ్వారు పేట వీధి నందు ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం నియోజకవర్గం: ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గం ఇంచార్జ్ వలవల బాబ్జి, బి.జె.పి ఇంచార్జ్ ఈతకోట తాతాజీల అధ్యక్షతన ఎన్నికల శంఖారావంలో భాగంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం 14వ వార్డు నవ్వారు పేట వీధి నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## పార్లమెంట్ టీడీపీ అభ్యర్థిగా హరీష్ నామినేషన్ దాఖలు



శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి (టిడిపి) అభ్యర్థిగా గంటి హరీష్ మాధుర్ నామినేషన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మెట్ల రమణబాబు, బిజెపి మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ, బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరుగుగూడెంలో జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి ప్రచారం



శతఘ్ని న్యూస్: దెందులూరు నియోజకవర్గ జనసేన-టిడిపి-బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ ఎన్నికల ప్రచారంలో బాగంగా దెందులూరు మండలం, పెరుగుగూడెంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గ సమన్వయకర్త డా.ఘంటసాల వెంకటలక్ష్మి. ఈ ప్రచారంలో జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరుపుల సత్యప్రభ రాజాకు శుభాకాంక్షలు తెలిపిన జ్యోతుల శ్రీనివాసు



శతఘ్ని న్యూస్: ప్రత్తిపాడు నియోజకవర్గం: మంగళవారం సాయంత్రం పత్తిపాడు నియోజవర్గం ఎన్.డి.ఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వరుపుల సత్యప్రభ రాజాను పిఠాపురం నియోజవర్గ జనసేన నాయకులు, జిల్లాకార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు మర్యాదపూర్వకంగా కలిసి ఆమెకు శుభాకాంక్షలు అందజేశారు. పత్తిపాడు నియోజవర్గం ఎన్.డి.ఏ కూటమి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న వరుపుల సత్యప్రభ రాజా 23వ తేదీ మంగళవారం మధ్యాహ్నం నామినేషన్ వేసిన సందర్భంగా పిఠాపురం జనసేన నాయకులు, జిల్లా కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు ఆమె స్వగృహం నందు కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ పత్తిపాడు నియోజకవర్గంలో నుంచి ఎన్.డి.ఏ కూటమి తెలుగుదేశంపార్టీ అభ్యర్థి సోదరి వరుపుల సత్యప్రభ రాజా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మేకల కృష్ణ, దుర్గాడ గ్రామ జిల్లా పరిషత్ హై స్కూల్ చైర్మన్ కందా శ్రీనివాస్, జ్యోతుల వీరబాబు, నేమాల కన్నయ్య, జీలకర్ర భాను, కోలా నాని తదితరులు ఉన్నారు.

## జనసేనలో చేరిన ఆరుగులను వైసీపీ నేతలు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: కూటమి ప్రభుత్వం ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం ఆరుగొలను గ్రామానికి చెందిన అడపా సూరిబాబు నార్నికార్తీక్ అడప వాసు, రూరల్ మండలం అధ్యక్షుడు అడప ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైసిపి నేతలు బొలిశెట్టి నివాసంలో జనసేన పార్టీలో చేరారు. వేరిని కూటమి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ జనసేన పార్టీ కండువాలు వేసి సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామపంచాయతీ నిధులను దారిమల్లించి పంచాయతీల్లో అభివృద్ధి వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని గ్రామానికి సేవ చేద్దామన్న స్థానిక నాయకుల తీర్చుకోలేని స్థితిలో పార్టీని వీడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గ్రామాభివృద్ధి ద్యేయంగా ముందుకు వెళ్తామన్నారు.




## అశేష జన సమూహంతో జేఎంసీ నామినేషన్



శతఘ్ని న్యూస్: తిరుపతి జనసేన పార్టీ అసెంబ్లీ అభ్యర్థి జేఎంసీ అశేష జన సమూహంతో బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. ఈ సందర్భంగా జయీాభవ.. విజయీాభవ అంటూ విరతిలకం దిద్దిన ఆకేపాటి సుభాషిణి మరియు వీరమహిళలు.


## సవితమ్మ నామినేషన్ ను విజయవంతం చేసిన జనసైన్యం

శతఘ్ని న్యూస్: పెనుగొండ: జనసేన పార్టీ పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల కేంద్రం నుంచి ఉమ్మడి అభ్యర్థి సవితమ్మ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కదలిన జనసైన్యం జిల్లా సంయుక్త కార్యదర్శి శివ పరిగి, మండల నాయకులు విష్ణు హనుమంతు, నారాయణస్వామి, నరేష్, చంద్రశేఖర్, బాలు, మూర్తి, పాపన్న, నారాయణ, చిన్న, అశోక్, జెబి శీన, మూర్తి, అశోక్, శ్రీరామ్ మరియు జనసైన్యం పవన్ కళ్యాణ్ గారి వీర అభిమానులు పాల్గొన్నారు.



## రాజకీయాల్లో ముందుకు దూసుకెళ్తున్న కొత్త తరం ఫైర్ బ్రాండ్స్!

శతఘ్ని న్యూస్: పోరాటం అనేది కొత్త కాదు. ఏది పోరాడకుండా ఈజీగా రాలేదు. మహిళలు రాజకీయాల్లో నిజాయితీగా నిలబడొచ్చు అని చెప్పిన ముందు తరం వారిని అనుసరిస్తూ మరింత ముందుకు పోతున్న కొత్త తరం ఫైర్ బ్రాండ్స్ నన్నపనేని, ఆకేపాటి, రాయపాటి.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024





## వైస్సార్సీపీకి భారీ షాక్ ఇచ్చిన చక్రద్వారబంధం ప్రజలు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం: రాజానగరం మండలం, చక్రద్వారబంధం గ్రామంలో బీసీ కమ్యూనిటీ నుండి జనసేన పార్టీ నాయకులు పితాని వెంకటేష్ ఆధ్వర్యంలో 150 మంది జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలు నచ్చి, రాజానగరం నియోజకవర్గంలో రాజానగరం నియోజకవర్గం జనసేన – తెలుగుదేశం – బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ చేస్తున్న సేవా కార్యక్రమాలు, నిత్యం ప్రజా క్షేమం కోసం పాటుపడే తత్వం నచ్చి వారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. వీరందరికీ జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన– తెలుగుదేశం – బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికీ జనసేన – తెలుగుదేశం – బీజేపీ పార్టీల త్రిశూల వ్యూహం



శతఘ్ని న్యూస్: రాజానగరం: రానున్న ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా జనసేన పార్టీ ఆశయాలు సిద్ధాంతాలు ప్రజలకు చేరువచేస్తూ రాజానగరం నియోజకవర్గంలో సీతానగరం మండలం కాటవరం గ్రామంలో ప్రతీ ఇంటికీ తిరుగుతూ.. ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజా పరిపాలన తీసుకురావడానికి.. మన ఆశలకు, ఆకాంక్షలకు వారధి రాజానగరం నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీలు బలపరచిన మన ఎమ్మెల్యే అభ్యర్థి బత్తుల బలరామకృష్ణని అఖండ మెజారిటీతో గెలిపించండి అని అభ్యర్థించిన రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ శ్రీ బొద్దు వెంకటరమణ చౌదరి, నా సేన కోసం నా వంతు కమిటీ మెంబెర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి , యువజన నాయకులు తోట పవన్ కుమార్. ఈ కార్యక్రమంలో జనసేన–తెలుగుదేశం – బిజెపి పార్టీ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మే నెలలో ఇంటివద్దనే పింఛన్ అందించే ఏర్పాట్లు చేయాలి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట: వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళల జీవితాలతో ప్రభుత్వం వికృతక్రీడకు సిద్ధమౌతుందని, ఇంటి వద్దనే వీరికి పింఛన్ అందించే ఉద్యోగులు ఉన్నా అధికారులు ఈ దిశగా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో –కన్వీనర్ పెంటేల బాలాజి ప్రశ్నించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్లో పింఛన్ల పంపిణీ సందర్భంగా వృద్దుల్ని మండుటెండల్లో సచివాలయాలకు రప్పించి నరకయాతన పెట్టారని, దీని వల్ల 30 మందికి పైగా పింఛన్ తీరిగి మరణించినా వీరి మనసు కరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారం రోజుల్లో మే నెల పింఛన్ల పంపిణీ ప్రారంభించాల్సి ఉన్నా ఇంటి దగ్గరే పంపిణీపై స్పష్టత ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైగా చేరాయని, ఇలాంటి కఠిన పరిస్థితుల్లోనూ.. వృద్దుల్ని సచివాలయాలకు నడిపించి వారి ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు ప్రభుత్వం సిద్ధమౌతుందని ఆరోపించారు. ఇదే విషయంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కూడా స్పందించి, ఇంటివద్దనే పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. పింఛన్ దారుల ఇబ్బందులను ప్రతిపక్షాలపై నెట్టే కుట్ర పింఛన్ దారుల కష్టాలను ప్రతిపక్షాలపై వేసే కుట్ర జరుగుతుందని బాలాజి వివరించారు. ఇంటి దగ్గర పింఛన్ల పంపిణీని ప్రతిపక్షాలు అడ్డుకుంటాయని, వైసీపీకి ఓటేయకపోతే ఇంటి దగ్గరకు పింఛన్లు అందవని ప్రచారం చేసుకోవటానికి వైసీపీ అనుకూల అధికారులు చేస్తున్న కుటిల యత్నాలను ప్రజలు గమనించాలన్నారు. మే నెలలోనూ సచివాలయాలకు నడిపించడం, పంపిణీలో జాప్యం చేయడం వల్ల వైసీపీ ప్రచారం నిజమని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో 66 లక్షల మంది పింఛనుదారులు ఉంటే, గ్రామ/వార్డు సచివాలయ ఉద్యోగులు, వీఆర్ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఇతర పంచాయతీ సిబ్బంది కలిపితే 1.30లక్షల మంది పైనే ఉన్నారని. సగటున ఒక్కొక్కరు 40–50 మందికి పింఛన్లు అందించినా రెండు రోజుల్లోనే పింఛన్ పంపిణీ ప్రక్రియను పూర్తి చేయవచ్చన్నారు. దీంతో పాటు సకాలంలో నిధులు జమచేయకుండా పింఛన్ పంపిణీ జాప్యం చేసే కుట్రలు కూడా జరిగే అవకాశం ఉందన్నారు. ఎన్నికల సంఘం కలగజేసుకొని ఇంటివద్దనే లబ్దిదారులకు పింఛన్ అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఘనంగా దగ్గుపాటి వెంకట ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ నామినేషన్



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో జనసేన – టిడిపి – బిజెపి కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా దగ్గుపాటి వెంకట ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణ బుధవారం నామినేషన్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన, బిజెపి, టిడిపి నాయకులు కార్యకర్తలు అశేషంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు చాలా సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమానికి అశేషంగా తరలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినందుకు జనసేన, టిడిపి, బిజెపి నాయకులకు కార్యకర్తలకు మరియు అనంతపురం పట్టణ ప్రజలకు అనంతపురం జిల్లా జనసేన ఉపాధ్యక్షులు, లాయర్ కుంటిమద్ది జయరాం రెడ్డి ధన్యవాదాలు తెలియజేసారు.

## కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ లో పాల్గొన్న జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: మదనపల్లె: రాజంపేట పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ సందర్భంగా రాయచోటి కలెక్టర్ వారి కార్యాలయం ముందర జనసేన రాయలసీమ కో కన్వీనర్ రామాదాసు చౌదరి ఉమ్మడి చిత్తూర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం పీలేరు ఇంచార్జి దినేష్ తంబళ్లపల్లె పి.ఓ.సి సాయినాథ్ మరియు జిల్లా జాయింట్ సెక్యూరిటీ సనఉల్లా రామసముద్రం మండల ప్రెసిడెంట్ చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి జంగాల పల్లె శేఖర రామా శ్రీనివాసు, రాయచోటి రవి, విశ్వనాథ్, క్రాంతి, బంగారాం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పార్టీకి షాక్

శతఘ్ని న్యూస్: రాజోలు మండలం, బి.సావరం గ్రామంలో సుమారు 25 మంది వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలో జనసేన, టీడీపి, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వర ప్రసాద్ సమక్షంలో మాజీ సర్పంచ్ కుంపట్ల చిన్నారి, పెచ్చేట్టి ప్రసాద్, కట్టా చంద్ర శేఖర ప్రసాద్, పంబల రామకృష్ణ, పంబల వేంకటేశ్వర రావు, బుంగ దుర్గా ప్రసాద్, బొద్దపల్లి కాశీ, యాళ్ల వెంకట రత్నం, కలిగిత రాజ్ కుమార్, మారుబుడి శ్రీను, వల్లూరి లోకరాజు, కొల్లబత్తుల ప్రభాకర్, మారుబుడి యేసేపు, పెచ్చేట్టి సత్యనారాయణ, కడియం హేమంత కుమార్ తదితరులు చేరారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

గురువారం, 25 ఏప్రిల్ 2024






## జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి నాగబాబును కలిసిన శతఘ్ని న్యూస్ టీం

శతఘ్ని న్యూస్: పిఠాపురం, 2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ 21 స్థానాల్లో పోటీ చేస్తున్న సందర్భంగా ఆయా నియోజకవర్గ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి జనసేనని గురించి, జనసేన పార్టీ భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి ఎన్డీఏ కూటమి విజయం తప్పనిసరి అని నాగబాబు అన్నారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ కోసం మీరు చేస్తున్న కృషి విలువ కట్టలేనిదని, 20 రోజులు మరింత బలంగా పనిచేస్తే విజయం మనదే అని అభినందిస్తూ, మరింత బలంగా పని చేయాలని సూచించడం జరిగింది.

## మతి భ్రమించి జనసేనానిపై పోసాని కారుకూతలు

* మహిళా వాలంటీర్లను శ్రీ పవన్ కళ్యాణ్ ఏనాడూ విమర్శించలేదు
* జనసేనానిని విమర్శించే వైసీపీ నేతలకు తాడేపల్లి నుండి ప్రత్యేక ప్యాకేజీ లభిస్తోంది
* విజయోత్సవాన్ని తలపించేలా సాగిన శ్రీ పవన్ కళ్యాణ్ నామినేషన్ ఘట్టం
* జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్

శతఘ్ని న్యూస్: పోసాని కృష్ణమురళి సినిమాల్లోనే కమెడియన్ అనుకున్నాం కానీ నిజ జీవితంలో కూడా కమెడియన్ గా, విలన్ గా వ్యవహరిస్తున్నారని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ తమ్మిరెడ్డి శివశంకర్ విమర్శించారు. బుధవారం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీమతి పగడాల శివపార్వతి, వీరమహిళా విభాగం రీజనల్ కోఆర్డినేటర్ శ్రీమతి రావి సౌజన్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "జనసేనాని శ్రీ పవన్ కళ్యాణ్ పై పోసాని మాట్లాడుతున్న పిచ్చికూతలు పట్టించుకునే సమయం ప్రజలకు లేదు. పోసాని ఉపయోగిస్తున్న భాష చూస్తుంటే నాగరిక సమాజంలోనే ఉన్నామా అనే అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు పేర్ని నాని, రోజా, కొడాలి నాని, అంబటి రాంబాబు లాంటి వైసీపీ ప్రజా ప్రతినిధులు బూతులు మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. వైసీపీ నేతల వ్యాఖ్యలు వింటుంటే తాడేపల్లి ప్యాలెస్ లో బూతులు మాట్లాడేందుకు ప్రత్యేక శిక్షణా తరగతులేమైనా ఇస్తున్నారేమోనన్న సందేహాలు కలుగుతున్నాయి.

* శ్రీ చిరంజీవి గురించి మాట్లాడే అర్హత ఉందా?

కాపుల గురించి, ప్రజారాజ్యం గురించి, శ్రీ చిరంజీవి గురించి పోసానికి మాట్లాడే అర్హత ఎక్కడుంది? 2009 ఎన్నికల్లో ప్రజారాజ్యం పార్టీ తరపున పోసానికి చిలకలూరిపేట నుంచి పోటీ చేసే అవకాశం శ్రీ చిరంజీవి కల్పించారు. ఆనాడు పోసానికి దేవుడైన శ్రీ చిరంజీవి నేడు గిట్టడం లేదా? ప్యాకేజీ తీసుకొని మాట్లాడుతున్న పోసాని ఎవరి మెప్పుకోసం ఎవరి ఆదేశానుసారం శ్రీ చిరంజీవిని విమర్శిస్తున్నారో ప్రజలకు అర్ధమౌతోంది. మహిళా వాలంటీర్ల గురించి శ్రీ పవన్ కళ్యాణ్ ఏనాడూ మాట్లాడకున్నా వైసీపీ వాళ్లు కూస్తున్న కారుకూతలన్నీ అవాస్తవాలు. రాష్ట్రంలో 30 వేల మందికి పైగా ఆడపడుచులు అదృశ్యమయ్యారని జనసేనాని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు అదృశ్యమవ్వడంలో మహిళా వాలంటీర్ల పాత్ర ఉందని ఆయన ఏనాడూ ఆరోపణలు చేయలేదని ప్రజలు గ్రహించాలి. రాష్ట్ర ప్రజల్ని తప్పుదోవ పట్టించి రాజకీయ లబ్ధి పొందేందుకే వైసీపీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకోవడంతో ఇలాంటి చిల్లర రాజకీయాలకు తెరలేపుతున్నారని ప్రజలకు అర్ధమౌతోంది. మహిళల్ని గౌరవించి వారికి అన్ని విధాలుగా అండగా నిలిచే పార్టీ జనసేన మాత్రమే. జనసేనాని వ్యక్తిగత జీవితంపై పిచ్చి కూతలు కూయడం తప్ప వైసీపీ నేతలకు వేరే పని లేదు. మెంటల్ కృష్ణ గా పేరొందిన పోసాని ఆ పేరును సార్ధకం చేసుకుని పిచ్చి కుక్కలా మొరుగుతున్నారు. సీటు రాకపోవడంతో శ్రీ పితాని బాలకృష్ణ తల్లి లాంటి జనసేన పార్టీని విమర్శించి అవకాశవాదిగా మారడాన్ని ముమ్మిడివరం నియోజకవర్గ ప్రజలు గమనిస్తున్నారు. ఆయనకి జనసేనలో సీటు కేటాయించకపోతే ఇక సామాజిక న్యాయం లేనట్టేనా? పిఠాపురంలో విజయోత్సవాన్ని తలపించేలా జరిగిన శ్రీ పవన్ కళ్యాణ్ నామినేషన్ ర్యాలీలో 70 వేల మందికి పైగా పాల్గొని మద్దతు పలికారు. వారందరికీ జనసేనపార్టీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు" అన్నారు.



